R.N.I.NO : APTEL16159

# జనసూర్యశ్రీ

సంపుటి : 1 | సంచిక : 128 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | శుక్రవారం 12 ఆగస్టు 2022 | పేజీలు - 8 | వెల : 5



# " స్త్రీశక్తి " ప్రతిరూపం " కల్పజాదళవాయి "

## అనుక్షణం విధులతో పోరాటం

## అలసట ఎరుగని మనసు

## క్షణం తీరికలేకున్నా చెరగని చిరునవ్వు

**అనంతపురం, ఆగస్టు 11 ( జనసూర్యశ్రీ)**

వంశపారంపర్యంగా వచ్చిన స్వయంశక్తి, స్వావలంబన, కష్టపడి పనిచేసే నైజం, అసాధారణ బాధ్యత, ఎంత అలసట ఉన్నా వేలమంది సిబ్బంది ఉన్నచోట అందరిని ఆప్యాయంగా పలకరించి,పనివత్తడిని అధిగమిస్తూ స్రీశక్తికి ప్రతిరూపంగా కనిపించే అంతరంగం అందరికి అంతుపట్టదు.స్థిరమైన మనస్థత్వం, ముక్కుసూటిగా వ్యాపార,వాణిజ్య విధానాలు, ఒకవైపు కుటుంబ బాధ్యత, మరోవైపు పలు విద్యాసంస్థలు, ఆసుపత్రులు నిర్వహణా బాధ్యతలు, ఏ ఒక్కరికి తమ ద్వారా ఇబ్బంది కలగరాదని భావించే విశాలమైన మనస్తత్వం. పేద,ధనిక తేడాలు లేకుండా ఎవరినైనా ఆప్యాయంగా పలుకరించే మనసు అన్ని ఆమె సొంతం. పేదలకు ఎలాగైనా సహాయం చేయాలని,వారికి అండగా తాము ఉండాలని, వారికి సేవ చేసేందుకే భగవంతుడు తమకు అన్ని శక్తులు ఇచ్చాడనే ఆత్మసంకల్పం. సంకల్పం మంచిదైతే చాలు ఏ పనినైనా సునాయాసంగా సాధించవచ్చునని శ్రీసత్యసాయి బాబా చెప్పిన మాటలు ఆమెకు స్ఫూర్తిదాయకంగా మారాయి. ఇటీవల బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో గల వైదేహి మెడికల్ కళాశాలలోని తన ఛాంబర్‌లో కలసి కేవలం 10 నిముషాలు ఆమె ఆలోచనలను పంచుకునే అవకాశం "జనసూర్యశ్రీ" కి దక్కింది.ఈ సందర్భంగా ఆమె మంచితనానికి, దూరదృష్టికి, సామాజిక బాధ్యతకు, ప్రజ్ఞకు, పేదలకు అవసరమైన విద్య, వైద్యం సాధ్యమైనంత తక్కువకు అందచేయాలనే ఆమె సేవానిరతికి విస్తుపోవడం తప్ప ఏమి అడగలేని పరిస్థితి. ఆమె మార్గం ఈ సమాజానికి స్ఫూర్తిదాయకమనే విషయం ఆమె చెప్పకనే మనకు అర్థమవుతుంది.ఆమె పేరు కల్పజ దళవాయి. వైదేహి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్. పారిశ్రామికవేత్త, మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ కీర్తిశేషులు డికె ఆదికేశవులు నాయుడి ప్రియమైన పుత్రిక ఆమె. తండ్రి మరణానికి ముందే ఆయన అడుగుజాడలలో నడుస్తూ ఎంతో ధైర్యంగా స్థితప్రజ్ఞతతో వ్యాపారాలను,సేవలను , విద్యాసంస్థలను,ఆసుపత్రులను నిర్వహించే శక్తిసామర్థ్యాలను సొంతం చేసుకున్నారు. ఒక మహిళ ఇంత పెద్ద పరిశ్రమ రంగాన్ని నిజాయితీగా, నిక్కచ్చిగా, సహనంతో నిర్వహించడం సామాన్యులకు సాధ్యమయేపని కాదు. బరువైన బాధ్యతను చిరునవ్వుతో మోయడం అంటే మాటలు కావు, ఎంతో సహనం,ఓర్పు ఉండాలి. పని వత్తడికి తోడు సమాజం నుండి ఎదురయ్యే సవాళ్ళను కూడా ధైర్యంగా స్వీకరించి వాటిలో కూడా విజయం సాధించడం ఆమె ఘనతకు నిదర్శనం.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుడు తమకు ఏదికావాలో అది ఇచ్చాడు. సాధ్యమైనంత వరకు మానవతా దృక్పథంతో ఈ సమాజానికి ఏమివ్వగ లమో అది ఇవ్వడమే తమ లక్ష్యంగా చేసుకున్నా మన్నారు.అందుకే తమ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం కూడా కేవలం వం దరూపాయలు మాత్రమే ఖర్చుచేయగల పేదవాడికి కూడా అందించే ఏర్పాట్లు చేశామన్నారు. వివిధ రాష్ట్రాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేదలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించగలుగుతున్నామన్నారు. ఏది ఏమైనా ఆమె చేస్తున్న సేవలు చిరస్మరణీయం, ఆమె జీవనశైలి మహిళా లోకానికి మార్గ దర్శకం.

